


# సంఘర్షణ

కొనకళ్ల వెంకటరత్నం

'తమ్ముళ్లంగారు దయచేసినట్లున్నారే' అన్నాడతను ఎద్దేవాగా.

'ఏం? మీకు కడుపుబ్బగా వున్నదా?' అన్నదామె నిష్ఠూరంగా. అతను డాక్టర్ రాజారావు; ఆమె అతని ధర్మపత్ని రాజేశ్వరమ్మ.

'అదేమిటిరాజా? బావగారు వస్తే, విసుక్కునేంత దరిద్రమా నాది? లేకపోతే, అలివంకవారాత్మ బంధువు లన్నారు ... బావగారువస్తే లాంఛాలమీద లాంఛాలుకూడాను. వచ్చినప్పుడల్లా...అక్కయ్యకి చీర...బావమరిదికి రవల ఉంగరం...మేనల్లుళ్ళకి బిస్కట్ పొట్లాలు...ప్రెజంటేషన్లమీద ప్రెజంటేషన్లు!' అని బనియన్ విప్పుకున్నాడు డాక్టరు.

'అబ్బ—ఎంత చదివారండీ? పదహారేళ్లయినా ఇంకా దోచుకుతింటామనే అత్తారిల్లు? అమ్మాయి వాసంతి ఎదిగిందిగా...పెళ్లిచేసి అల్లుడికేమాత్రం బాగుగా బహుమతి ప్రదానాలు చేస్తారో చూస్తానుగా...ఆ కంటిరెప్పలు దూరం కావు.' అని పెనిమిటి ఎత్తుకున్న పారాయణం తుడిచేసి టర్కీ తువాలందించింది రాజేశ్వరమ్మ.

ఈ దయలాగంతా పేపరు తిరగేస్తూ ముసిముసినవ్వులు నవ్వుకొంటూ ఆలకిస్తున్న రామనాథం స్టూలుమీద నించి లేచినవాడై—

'బావగారు పెందరాళే తెమిలారల్లే వుందే ఇవాళ? ఆపరేషన్లు లేవా యేం?' అని పలకరించాడు డాక్టర్ని.

'ఆ...ఆ...నేను చెయ్యాల్సిన 'ఆపరేషన్లు' అయ్యాయనుకో, ఇహను...'నన్ను' ఆపరేషన్ టేబిలుమీద కెక్కించే దొరగారు వచ్చారుగా' అని రామనాథం వంక చురుక్కున చూచి ... కిసుక్కున నవ్వి ... తువ్వాలు చుట్టబెట్టుకున్న వాడల్లా 'బాత్‌రూం'లోకి ఒక్క గెంతు గెంతాడు డా. రాజారావు.

'టీపాయి' మీదనించీ 'కప్పులు' తీసి 'వాష్‌బేసిన్'లో కడిగి 'కబోర్డు'లో పెడుతోంది రాజేశ్వరమ్మ.

'చూశావా అక్కయ్యా...నేను రోజూ మీ ఆయనమీద 'ఆపరేషన్లు' చెయ్యడానికే వస్తున్నానట' అన్నాడు రామనాథం తెల్లబోతూ.

అతగాడింకా డాక్టరుగారి విసుళ్లకి పూర్తిగా అలవాటు పడలేదు.

* * *

డాక్టరు రాజారావుగారి 'ఆపరేషన్లు' అందరూ ఎరిగున్నవేను. రామనాథం చేసే 'ఆపరేషన్లు' హాస్యం రూపేణా... 'ఎనస్తీషియా' 'క్లోరోఫారమూ' లేకుండా సాగిపోయే వెక్కిరింపు అని ఆ సందర్భమిదీ—

డా. రాజారావుగారి ఆసుపత్రి పెద్దదే. మేడమీద ఆయన వుంటారు కింద ఆసుపత్రి. ఆయన జిల్లా మొత్తమ్మీద పేరుమోసిన సర్జన్. ఆయన 'ఆపరేషన్ థియేటరు' విచ్చిన కలువపువ్వులా వుంటుంది. కత్తులూ, కత్తెరలూ 'స్టెరిలైజర్'లో ఎప్పటికప్పుడు కడిగిన ముత్యాలల్లే మిలమిలలాడుతూ రెడీగా వుంటాయి. ఆయన 'ఆపరేషన్' చేస్తే పట్టు కత్తిరించినట్టు అనాయాసంగా వుంటుందని ప్రతీతి 'హాస్పిటల్'లో ఒక

"ఎక్విప్‌మెంటు" న్నదనీ ఒకటి లేదనీ అనేందుకు లేదు. ఆక్సిజన్‌సిలిండరేనా, ఎలక్ట్రో వయొలెట్ థెరపీయేనా, పెథెడిన్‌ల్యూమినేటెడ్ ... వగయిరా వగయిరా పూర్తి పరికరాలతో ఆసుపత్రి కలకలలాడుతూ చంద్రబింబంలా సబురబని ఆకర్షిస్తూ వుంటుంది.

ఆయన హస్తవాసి మంచిదని ప్రతీతి; ఆయనది రోరింగ్ ప్రాక్టీసు; స్వతహా మితభాషి; నిగర్వి; చల్లగా మాట్లాడతారు; కోపతాపాలు ఎరుగరు; రోగం చిన్నదైతే పెద్దగా చిత్రించి చెప్పి ప్రాణాలు తియ్యరు. రోగం పెద్దదయినా దాని ఉధృతాన్ని వర్ణించి చెప్పి హడలగొట్టరు. అసలు ఆయన్ని చూస్తేనే రోగం తిరుగుముఖం పడుతుందని అదో వాడిక చుట్టూతా; అందుకే ఆయనకి దేవుడు డాక్టరని పేరు.

వచ్చిన చిక్కల్లా డాక్టర్ రాజారావు అతిఉదారుడు. ఆ ఔదార్యం పేదసాదల పట్లనయితే హర్షించవలసిందే. కాని, డాక్టర్‌గారికి ఆలాంటి పక్షపాతం లేదు. ఉన్నవాళ్ళని, లేనివాళ్ళని. ఇచ్చినవాళ్ళని, ఇవ్వనివాళ్ళని ఒకే అంచున్తో చూడడమూ ...ఒకే మోతాదులో అప్యాయత చిలక రించడమూ...జీర్ణించిపోయిన అలవాటయిపోయింది డాక్టరుగారికి. ఎవరేనా ఫీజిస్తే, దేనికిస్తున్నారో, ఎంత ఇస్తున్నారోకూడా ఆలా చూసుకునేది లేదు; పంట్లాం జేబులో పెట్టుకోవ్వడమూ...తరవాత ఇంజక్షన్‌కని 'అయొడిన్‌స్వాబ్' చేత్తో పుచ్చుకొని 'కాంపవుండరు' నిల్చున్న రోగిదగ్గరికి జరిగి పోవడా—అదే తంతు.

దానితో...డాక్టరుగారి మంచిని దర్జాగా ఉపయోగించుకునే ప్రబుద్ధులెక్కువయ్యారు. ఇచ్చేవాళ్ళే చూస్తే పుచ్చేవాడూ లేవాస్తాడు మరి! లేని వాడూ ... ఇవ్వలేనివాడూ ... సరేసరి... వాడిచ్చేదీ లేదు...ఆయనగారు పుచ్చుకునేదీ లేదు; వాళ్ళెలాగూ నెత్తిన చేతులు పెట్టుకునే వున్నారు వాడికి డాక్టరుగారి లోతైన ధర్మానుస్మృతికింద లెక్క. వాడితో పాటు...కలవాడూ...ఇవ్వగలవాడూ సాధ్యమైనంతవరకూ ఎగనామం పెట్టాలని చూస్తున్నాడు. 'ఏమీ పుట్టబెట్టని వాళ్ళ కన్న, దండిగా చెల్లగొడుతున్న మనకి అదనంగా ఈయన వారగబెడుతున్నదేమిటి?' అని స్వగతంగానే అనేసుకున్నారు చాలామంది.

లోకంపోకడ అల్లాంటిది!

మంచితనం మరీ చవకయితే కూరల్లో తోటకూరకాడని చూసినట్టు చూస్తారు మనిషిని!

కాగా, డాక్టరు రాజారావు స్నేహశీలి. ఆయన చేసే స్నేహాలపరిధి కూడా చాలా విస్తృతమయినది. ఉద్యోగులేనా, ఉపాధ్యాయులేనా, ధనికులేనా, నిర్ధనులేనా, కవులేనా, గాయకులేనా, ఆఫీసర్లేనా, అల్పజనమేనా...అందరూ ఆయన స్నేహకోటిలోనివారే.

దేముడు డాక్టరుగారి అభిరుచులు అనేకం బహుముఖాలు, ఆయనకి సంగీతమంటే ఇష్టం. సాహిత్యమంటే ప్రీతి. సినిమా అంటే ప్రాణం. నాటకాలంటే పిచ్చి. నాట్యాలంటే వ్యామోహం. అసలు ఈ 'ప్రాక్టీసు' అందుకోకముందు 'సినిక్రిటిక్కు'గానూ నవలా రచయితగానూ కొన్నాళ్ళు కలంతిప్పి సాముగరిడీలు చేశారు. ఆయన సాహితీబంధువులుగా, కళాసింధువులుగా ఏర్పరుచుకున్న సంబంధాలే గాక, స్నేహమే ఒక కళకింద మలుచుకొన్న అమృతమూర్తి. అందుచేత ఆత్మీయతా, ఆప్యాయతా కావలసిన ప్రతివ్యక్తీ ఆయన పరిధిలోకి ఆకృష్టమై ఆయన సాంగత్యాన్ని అపేక్షించడం జరిగింది

ఇప్పుడయినా ఎవరేనా దొరకాలేగాని... పట్టుకుని...ఆయా విషయాలమీద తాపీగా చర్చలు కొనసాగించే వోపిక మిగిలే వుంది ఆయనలో.

ఎటొచ్చీ రాజకీయాలతో మాత్రం ఆయన ప్రమేయం పెట్టుకోలేదు. ఆ బురదలో కాస్త అడుగు పెడితే ... తక్కిన ఇన్ని రంగాలలోనూ సజీవంగా మెరుస్తున్న ఇన్ని అభిరుచులూ, ఆసక్తులూ ఒక్క దెబ్బని ఎగిరి చక్కా పొయ్యేవి. కాని అది జరగలేదు.

ఏతావాతా, చెప్పొచ్చే దేమంటే ... ఇట్లా, సాంఘిక, సామాజిక, విద్యా, విజ్ఞాన సాంస్కృతికరంగాలన్నిటినించీ అవుషధాలు అప్పనంగా పట్టుకుపొయ్యే రోగులు డాక్టరుగారిచుట్టూ పెరిగిపోయారు; కనపడితే చాలు కౌగలించుకుంటాడాయన డాక్టరు.

అంచాత...పోను పోను...తాము డాక్టరు దగ్గరికి వెడుతుండబట్టే ఆయన హోదా పెరిగిపోతున్నది అనుకునే ధోరణికి వచ్చేశారు చాలామంది మిత్ర మహాశయులు. 'ఆయనకి 'ఫీజో'కటా పెద్ద ?...దండగ' అనిపించింది కొందరికి. ఆశ్చర్యమేముందీ?

అయితే, ఇంత ధారాళంగానూ ఉచిత వైద్యం చేస్తున్న డా. రాజారావుకి రాబడి తక్కువేమీ కాదు. కాని డాక్టరుగారిచెట్టు ఎంత పెద్దదయితే దానికంత గాలితాకిడీ వుంది. ఆయనకి క్షణం తీరిక లేదు. దమ్మిడీ వెనకేసింది కనపడదు.

'టవున్‌లోకెల్లా పెద్దమనిషి రావిండి ... డాక్టరు రాజారావుగారింట్లో విందు కుడవకుండా ... వారి ఆతిథ్యమందుకోకుండా వెళ్ళినవాడిది పాపం. కవిపండితులు ... డాక్టరుగారు రెండు చేతులా ఆహ్వానిస్తారు...వారితో అనతి ఆపాటికి తన్మయం పొందుదుకు కీటూ వుండదు ... మరోవోటు బనాయిస్తారనే అనవసరమూ కలగదు.

అయితే డాక్టరుగారు పిలిచేది ఏ కొద్దిరికో అయినా ఆ కొద్దిమందితోపాటు మరో పదిమంది ఆయన సహపంక్తిని ప్రవేశం లేనిపోని లేకుండా జరగదు. ఆ వచ్చేది ఏ కవిగారో అయితే...ఇక చెప్పారి ...ఆయనచుట్టూ కూడురి ఆన 'టేబిలు' మీద 'ప్లేట్లు' ఖాళీచేస్తున్న జనాభా అంతా కవిగారి బృందమని డాక్టరుగారనుకుంటారు, అదంతా డాక్టరుగారి పరివారమని కవిగారనుకుంటారు అంతే తేడా.

ఇక పోతే,...వచ్చిపోయే బంధు బలగమింతా అంతా కాదు. 'ట్రీట్‌మెంట్ల'కయితే అర్థంవుంది. కాని రామకోటి వుత్సవాలకనీ, వెంకటేశ్వర సహస్రానికనీ, వూళ్ళో నడుస్తున్న విష్ణుయాగానికనీ...ఒకటా? రెండు? వుండేచోటికి చీమలు తామే వస్తవి బారుకట్టి!

దానా దీనా...ఇంట్లో వేసేవిస్తరితీస్తే విస్తరీను, రాజేశ్వరమ్మ సరేసరి... పెళ్ళివారువచ్చి పెరట్లో దిగినట్టే వుంటుంది ఎప్పుడు చూచినా హడావుడిగా.

'ఈ వంటా వార్పూ వడ్డన కార్య క్రమాలకని ఇంటినిండా తాంబకింద నవు కర్లు, నౌకర్లు. సేవకులింట్లో ఎక్కు వయితే చేసే పనులు మిగిలిపోవూ ? ఈ వచ్చీపొయ్యే జనాభాకి కాఫీ టీలకి గాను... పెరట్లో పాలిచ్చే మూడు గిమిడిగేదెలు, వాటికి గడ్డి గాదం వేసేందుకూ, రెండు పూటలా పాలు పితికి వర్స్ చెప్పేందుకూ, ఇద్దరు పాలేళ్ళు, వాళ్ళకి ఉపయుక్తాలుగా ఒక రేకుల షెడ్డు.

ఇలా...ఇలా ... డాక్టరుగారి కుటుంబ వృక్షం శాఖోప శాఖలుగా విస్తరించుకు పోయి ఒక దినాణంగా మారింది.

*　　*　　*

రామనాథం డాక్టరుగారికి పెద్ద బావ మరిది, ఆయనకు కొన్నేళ్ళ క్రితం, ఐదున్నా సంధ్యా పూజ్యమయినా రామ నాథం గొప్ప వ్యాపారస్తు. చాలా చాలా వ్యాపారాల్లో తలదూర్చి...చక్రం తిప్పి... అలిసిపోయి...ప్రస్తుతం ఖాళీగా వున్నాడు. సొంత పెట్టుబడితో వ్యవహారం నడిపే ఆసామీ కాస్త అవి హాలిగాని ఒడుగు ముందుకువెయ్యడు. ఉత్తరోత్తరా అంత లాభం నిచ్చేపనేమిదనిది చాక్యాలబాల లోకి దిగివచ్చే లాభాలమాట ఎలాపున్నా ... మొదట్లో పెట్టుబడికింద పెట్టిం చిన మూలధనం మాయంకాకుండా కాచుకోవలసిన జాగర్తంటూ ఒకటి తప్పనిసరిగా ఉంటుంది యజమానికి. రామనాథం చేతిలో 'క్యాపిటల్' శూన్యం. 'డబ్బు నీదీ బుర్ర నాదీ...కలబోద్దాం నదు' అని నదుం బిగించే బాపతు. అందుచేత ఆతని పథ కాలు చాలా పెద్ద ఎత్తున నడుస్తాయి. ముగ్గుల్లోకి దిగే ముందు అతగాడు వర్ణించి చెప్పే విధానంలో అరచేతిలో వైకుంఠం అగుపించి, రూపాయల మోత మహా శ్రావ్యంగా వినిపించినా...తరవాత ...రంగులు వేసి పంకాలు బిగించే సమ యంలో గిలిమేసలు కాస్త పక్కకి వొరిగేవి.

అట్లాగని వ్యాపారంలో రూపాయలు పీకేసి ... సొంత జేబులు నింపేసుకుని... బాయింటుదారు నెత్తిన చేతులు పెట్టి టోకరా యిచ్చే గడి కింద పందికొక్కు జాతి కాదు రామనాథం. 'పెట్టుబడి మనది కాదూ' అన్న తరవాత మనకి తెలీకుండానే......పరులతో సొంగులు వాడే ధైర్య సాహసాలు లలాంటివి! ఆ తరవాత మనం కాదిలే గాలపటాన్ని నొక్కినట్టే దారం కాస్తా పురివిచ్చిపోతుంది. అప్పిన్తే ఏముసుని కానేస్తాసంటాడు రామనాథం.

రామనాథం. ఈ డాక్టరు బావగారి ఖర్చూ...ధర్మసత్రం కింద నడుస్తున్న ఇల్లూ వాకిలి ... అన్నీ నిశితంగా పరిశీ లించాడు. ప్రస్తుతం కొన్నాళ్ళకి వీలూరికి మధ్య నడుస్తున్న తన నిరుద్యోగ యాత్రలో డాక్టరుగారి సంపాదనని ఒక దారికి తీసుకురావాలనీ...ఆయన వుదారం తోని దూకుడు కొంత తగ్గించాలని పసి... ఇక్కడికి రాకపోకలు సాగిస్తున్నా దు అదీ అదనా. వచ్చి నప్పుడల్లా... అక్క య్యని మధ్య పెట్టుకుని...బావగారి చెవి కెక్కని హితబోధలు సదేపదే చేసి చక్కా పోతున్నాడు. అది రామనాథం 'అవతా రమ్ము'.

*　　*　　*

డాక్టరు రాజారావుకి ముగ్గురాడపిల్లల తరవాత ఇద్దరు మగ పిల్లలు: పెద్ద అమ్మాయి నాసంటి కాలేజీ చదువు మహో జ్వలంగా సాగుతున్నది. తక్కిన పిల్లలు కాన్వెంటు స్కూళ్ళలో, కిండర్ గార్డెన్లలో ఖరీదైన విద్యలే నేర్చుకుంటూ... పెరుగు తున్నారు. పుష్టి అందరికీ ట్యూటోరియల్ కాలేజీలకూ గాంటినగ్గరా...ట్యూషన్లు ప్రత్యేకించి ఉండనే ఉన్నాయి.


ప్రస్తుతం మూడు పువ్వులూ ఆరు కాయలుగానే ఉంది డా. రాజారావుగారి పని.

కాని పెద్ద పిల్ల పెద్ద చదువులు చదువుతున్నదన్న ఎక్కౌంటులో ... ఆమెకి పెళ్ళి వయస్సు...అంటే పెళ్ళి వయస్సు దగ్గర పడుతున్న వయసం అడుగున పడి పోయింది. గృహలక్ష్మి అయ్యే ముందు ధనలక్ష్మి కూడా ఆమె వెనకాల రెండడు గులు వేస్తేనేగాని ఏ గృహ ద్వారాలూ తెరుచుకోవన్న చేదునిజం... ఆకాశామ్మీద విమానయానం చేస్తున్న డాక్టరు గారి చూపుకింకా అందలేదు. ఆయన మహాను భావుడు! ఈ నేలమీద రేగే దుమ్ముకి ధూళికి అతీతుడు!!

'అయితే, బ్యాంకులో నిలవేమాత్రం ముంది అక్కయ్యా?' అని అడిగాడొక నాడు రామనాథం. పలాలుమన్నది రాజేశ్వ రమ్మ.

'హయ్యో రాత...'బ్యాంకు బాలెన్సా? క'టా? నాయనా, కదిలే జీవనది లాంటి దిరా మా యిల్లు, నీళ్లు నిలవుంటే పాకుడుపట్టి పసరెక్కిపోదూ?' అన్నది.

'మరి రేపు పిల్లకాయలు పెళ్లి కున్నార్లు బావగారి పామేదాకి తగ్గట్టు



రామునిని గోపని పెద్ద చదువులు చదివిం చాలి. ఎన్నెన్ని బరువు బాధ్యతలు ముం దున్నయ్యో తెలుసునా? రోజులన్నీ ఒక్కలా వుండేనా?'


'దీపముండగానే ఇల్లు చక్కబెట్టుకో వాలి...నూనె లేని ప్రమిదలో వత్తి చర చరా కాలిపోతుంది మరి, దప్పి గొనక ముందే తవ్వాలి బావి, కళ్ళున్నప్పుడే కాటుక పెట్టుకోవాలి, అవి పోయిం తరవాత సూర్య నమస్కారాలు చేదా మంటే కాదు. కాలానికీ ఋతువులు మారినట్లే మనిషి అయిశ్వర్యానికీ అదృష్టానికీ ఆటూపోటూ వుంటుంది. 'రూకలేని వాడు పోకచెయ్యడు.' అని హాంం చెప్పాడు రామనాథం.

'ఏమి చెయ్యను తమ్ముడూ? నిజానికి నమ్మ నమ్మకపో ... మీ బావగారిది కన్ను చెదిరే సంపాదనుకో...కాని ఏమి లాభం? ఒక్క పైసా వెనకేసిందికి లేదు. ఎడారిలో తుపాను వస్తేనేంగాక...ఎక్కడి దక్కడ ఇంకిపోతున్నదనుకో' అని తుంచే సింది రాజేశ్వరమ్మ.

ఇకపోతే ఎవరికైనా సంపాదనకి కొన్ని పక్కదార్లుంటయ్యని తెలియనే తెలియ దాయనకి.

అక్కడికీ, సత్యన్నారాయణవ్రతమని ఒకసారి ... మేడమీద హాలు వేసినప్పుడు గృహప్రవేశమని పేరుపెట్టి ఇంకొక సారి, డాక్టరు బావని పీటమీద కూచో బెట్టి, చదివింపులంటూ ఒక ఉత్తంగం నడిపి, పదిహేను పదహారువేలు రాబట్టి బ్యాంకులో వేయించాడు రామనాథం. డాక్టరికి ఇలాంటి పక్కవాటు సంపాదన అంటే చికాకు. చిన్నచిన్న రోగలొచ్చి వైద్యం చేసినప్పుడు...మొహమాటానికి పోయి వొదులుకున్న చిల్లరమల్లర కేసు లన్నీ ఇలాంటి శుభసమయాలలో కూడ దీసుకోవచ్చును బావా అంటే మొహం చిట్లిస్తాడు; ఇందులో బలవంతాన గుంజు కున్నదేముంది?

అడ్డమైన వాళ్ళూ 'మెడికల్ సర్టి ఫికెట్లూ' 'ఫిజికల్ ఫిట్‌నెస్ సర్టిఫి కెట్లూ' తేరగా రాయించుకుపోతున్నారు డాక్టరుగారి దగ్గరనించి. 'సరిఫికెట్టు' కింతా అని 'ఛార్జి' చెయ్యవయ్యా అంటే, 'ఎరిగున్నవాడు — ఎలా అడగనూ?' అంటాడు; ఎరగనివాడి దగ్గర మహా



పిక్కచ్చిగా వసూలు చెసినట్టు!

ధనాశ అంటూ లేకపోయింతరవాత వంసారి అన్నవాడు ఎట్లా కొరగానివాడై పోతాడో వెయ్యివిధాల చిలవలు పలవలుగా వర్ణించి చెప్పాడు రామనాథం. వింటేనా?

ఇట్లా కాదని 'యక్స్—రే క్లినిక్కు' ఒకటి పెట్టించాడు డాక్టరివాత. డాక్టరుచేత పదకొండణాల వాటాలు కొనిపించాడు. తలిమాత్రం వాటాలు చిల్లరమల్లరగా 'టవున్‌లో' ఇతర డాక్టర్లు సర్దుకున్నారు. వూళ్లో యక్స్—రే క్లినిక్కంటూ వొకటి లేదు. లాభసాటిగా వుండచ్చు.

* * *

'రండి రండి... బహు కాలదర్శనం' చిరునవ్వుతో ఆహ్వానించాడు డా. రాజారావు. కూచున్నారు కోటిలింగంగారు.

'బొత్తిగా వల్లప్పూసయిపోయినారే?' అని ఇష్టంగా నవ్వాడు డాక్టరు.

'ఏదో ఈ మధ్య వొంట్లో కాస్త అరోగ్యంగా వుంటోందండి' అని నసిగాడు కోటిలింగం హాస్యంగా.

'అంటే ఏదో రోగం వస్తేనేగాని నాకు కనపడరన్నమాట' పకాలుమన్నాడు డాక్టరు.

'అంతే గదండీ; రుగ్మత లేనప్పుడు గూడా డాక్టరుగారి టయిము తినేందుకు వస్తే లేని రోగాలు సయితం గుర్తుకి రావచ్చు.'

ఇద్దరూ కలివిడిగా నవ్వుకున్నారు.

కోటిలింగంగారు మోతుబరి ఆసామీ. టవున్‌లో పెద్ద 'బిజినెస్ మేగ్నేట్' డాక్టరికీ ఆయనకీ జోస్తీ.

'వారం రోజులనించీ అప్పుడప్పుడు సాయంత్రవేళ ఉష్ణం తగుల్తోంది... అన్న హితవు లేదు ... నోరు అరుచిగా వుంటోంది. వళ్లమాలిన నీరసం' వచ్చిన పని వివరంగా చెపతున్నాడు కోటిలింగం.

'కాంపవుండర్ని 'టెంపరేచరు' చూడమన్నాడు డాక్టరు.

స్టెతస్కోపుతో ఛాతీ పరీక్షించాడు. ఊపిరి తిత్తులలో గురగుర ఏమీ లేదు. పెన్సిలిన్ ఇంజక్షను డోసులిస్తే సరిపోతుంది.

ఆలోచించాడు డాక్టరు, ఎందుకైనా మంచిది. యక్స్—రే ఫోటో తీయించుకు రమ్మమని రెకమెండేషనిస్తేనో? చీటీ వ్రాసి ఫోటో తీసుకొచ్చి చూపమన్నాడు. 'యక్స్—రే క్లినిక్కు'కి అనుబంధంగా లేబొరేటరీకూడా వోపెన్ చేశారు. కళ్లీ నీరుజ్జా రక్తమూ కూడా పరిక్షకి పెట్టాడు.

కోటిలింగానికి గుండె గుభిల్లుమంది. కొంప మునుగుతోందా ఏమిటి చెప్మా? నిలువుగుడ్లు పడిపోయి నిల్చుండిపోయాడు అమట్న.

'మరేం ' ఫరవాలేదు ... ఆందోళనకి ఆస్కారం లేదనుకోండి. అయినా అనుమానం నివృత్తి చేసుకున్నది రైటు కదా' అని పంపేశాడు డాక్టరు.

కోటిలింగం ట్రీట్‌మెంటు వారం రోజులు నడిచింది.

మధ్యలో ఒకసారి...ఆఖర్న మరోసారి ఫోటోతోసహా పరిక్షలన్నీ యధావిధిగా జరిగినై. పరిక్షలు దేనికిదానికి లేబరేటరీలోనూ' 'యక్స్—రే.క్లినిక్కు'లోనూ వేరువేరుగా ఛార్జీలు చెల్లించి పరిక్షాఫలితం ఎప్పటికప్పుడు డాక్టరు చేతిలో పెడుతున్నాడు కోటిలింగం.

ఆఖర్ని సెలవు తీసుకొంటూ ఏదో ఫీజు చేతిలో పెట్టాడు.నోట్లు పంట్లాం జేబులోకి తోసేశాడు డా. రాజారావు.

రాత్రి 'నైట్‌క్వీన్' విరగ బూసిందేమో సువాసనలు చెరిగి పోస్తోంది! చందమామ తెల్లనిమబ్బుల్లో దూరి దోబూచు లాడుతోంది. పెద్దమ్మాయి వాసంతికి పరీక్షలు దగ్గరపడినై గావును పుస్తకాలు ముందేసుకుని...గదిలో టేబిలు 'లైటు' ముందు కూచుని ...తుమ్మెద ఝుంకారం చేసున్నట్టు ... పాఠాలేవో గొణగొణ కంఠస్థం చేస్తోంది.

డాక్టరికెంతకీ నిద్రపట్ట లేదు. ఎప్పుడూ ఆదమరచి నిద్రపోయే అలవాటాయనకి. అనవసరమూ అప్రస్తుతమూ అయిన ఆలోచనలు గిర్రున తిరుగుతున్నాయి బుర్రలో. అందుకని నిద్ర పట్టటం లేదా, లేక, నిద్రపట్టక ఆలోచనలు చెలరేగుతున్నాయా? తను గాసితప్పి మామూలుకి భిన్నంగా నడిచాడావేళ. అదీ. తపన!

కోటిలింగానికి మామూలు జ్వరమేను, దానికి వాడింది మామూలు పెన్సిలిన్ డ్రగ్గేను.

ఇంకో పేషెంటయితె అసలు 'ఫీజే' అఖ్కర్లేదనేవాడు డా. రాజారావు.

కోటిలింగం దగ్గర ఈ చిన్నపాటి జ్వరానికి ఇంతఫీసు తీసుకున్నందుకు గుండె పీకుతోందా? ఇంత ఇమ్మనీ అంత ఇమ్మనీ తను దేవిరించాడా? అదేం లేదే.

ఇకపోతే, కోటిలింగం పన్నకారు మనిషేమీ కాదు, అతనికెంత ఆస్తివున్నదో అతనికేతెలీదు, ఆమాటకొస్తే...దానికి ఎన్ని అంకెలు కూడాలి, ఎన్ని 'బిల్డింగులి'కి విలవకట్టాలి — ఎన్ని 'ఫ్యాక్టరీల'లో 'షేర్లు' గుణించాలి? అతను చేస్తున్న దానధర్మాలా కోకొల్లలు! రాముడి పెళ్లనీ, దేముడి యజ్ఞమనీ, కామాక్షి సహస్రనామనీ ... తలా ఒకరూ వచ్చి ...ఎప్పుడూ ఏదో దండుకొని పోతో వుంటారాయన దగ్గర్నించీ. ఆయన 'బిజినెస్సు' ఉచ్ఛదశలో వుండగా చూచి, 'నీ గురుడు ఏకాశమందున్నా'డని జాతకం చెప్పి... ఏవేపునయినా సందర్భం కలిసిరాక కాస్త దిగాలుగా వున్నప్పుడు పసిగట్టి... గ్రహదోష నివారణకని పరిహారాలు సూచించీ ... అతనిదగ్గర వందలువందలు దానాలూ దక్షిణలూ పట్టుకుపోయిన జ్యోతిష్కులూ సిద్ధాంతులూ లొక్కితే వేస్తారు చుట్టుపక్కల. అతని దగ్గర నించీ 'ఫీజు' దండిగా గుంజితేనేం, మూడు 'యక్స్—రే' ఫోటోలు తీయిస్తేనేం తీపరమా?విషజ్వరం కాదన్న సందేహం నివృత్తి చేసుకుందుకు 'ఫోటోలు' తీయించాలిసొచ్చింది తనూ. అందులో తప్పేముందీ? అది మామూలు జ్వరమేను అని వాక నిర్ధారణ కొచ్చేందుకు తన డిగ్రీ తన విజ్ఞానమూ, తన అనుభవమూ అక్కరకొచ్చినయ్యా లేదా? వాటి విలువ ఇరవయ్యంటే ఇరవై, నలభైయ్యంటే నలభై, ఖచ్చితంగా రోగనిదానంచేసి మరీ 'ట్రీట్‌మెంటు'కి దిగాలిగదా తను?అదితప్పా? ఫోటోలు చూచింతరవాత... కళ్లపరిక్షకి పట్టిన తదుపరి ... ఇది క్షయకాదనీ ... మామూలు జ్వరమేననీ... ఒక నిర్ధారణకి వచ్చాడు గాబట్టి సరిపోయింది. లేకపోతే...

అది 'మలేరియా' అని కొన్నాళ్లూ... 'టైఫాయిడ'ని కొన్నాళ్లూ, బిళ్లలూ 'ఇంజక్షన్లూ' వాడివాడి...అది కొసకి ఏ విషజ్వరమోనని తేలినాక...అప్పటికే అది తన చెయి దాటిపోతే... తను కక్కుర్తిగా వైద్యం చేస్తున్నట్టు లెక్కకి రాదా ? అంతరాత్మ ఏదో గోలచేస్తోంది తప్ప, తను చేసిన అపరాధమేమున్నది ఇందులో ? భయంకరమైన వ్యాధిలక్షణాలేవో పొడ చూపినట్టూ, డాక్టరు చక్రమడ్డేసినట్టూ, అతగాడు 'ఫీల'యి, తనకి 'ఫీజ' కాస్త ఎక్కువగా ముట్టజెబితే తన మోసమేమున్నదనీ. ఈ ప్రశ్నలన్నీ లోపల్నించి వరంపరగా దూసుకొచ్చి నిలబడుతుంటే, తాపీగా సమాధానాలు చెపుకొంటూ పోతున్నాడు డాక్టరు.

ఆ తరవాత 'ఫోటో'లు తీయించుకు రమ్మనమని చాలామందికి 'రెక్విజిషన్లు' వ్రాసి బెత్తాయించాడు డాక్టరు. వాళ్లల్లో కలవాళ్లున్నారు, లేనివాళ్లున్నారు, కాని తనేం చెయ్యగలడు ? అనుమానముంటేనే 'యక్స్—రే క్లినిక్కు'కి పొమ్మంటున్నాడు తను. తన 'డ్యూటీ' తను చెయ్యాలిగదా—అ.

ఇంతాజేసి ఫోటోలు తీయించుకు రమ్మని డా. రాజారావు పంపిన రోగుల సంఖ్య బహు స్వల్పం. తతిమ్మా డాక్టర్లు పంపిన కేసులు కోకొల్లలు. పదకొండణాల వాటాదారు కాబట్టి 'క్లినిక్కు'కి వచ్చిన లాభాలు పంపిణీకి వచ్చేసరికి హెచ్చు భాగం డా. రాజారావు పరమవుతున్నాయి దనితో డాక్టర్లకి కాస్త కంటగింపుగానే వుంది. ఒకసారి రామనాథం గుణిశాడు కూడాను అట్లాగని. రాజారావుకి తట్టు గాలి వచ్చింది. ఈ రామనాథానికి ఇంట్లో మెల్లిమెల్లిగా పెత్తనం జిక్కుతోంది. ఇతగాడు ఒకరవ్వ కాల్చమంటే వాళ్లంతా వాతలు పెట్టేలా వున్నాడు. అయినదానికీ కానిదానికీ 'ఫోటో'లకి 'రిక్విజిషన్లు' బరికెయ్యమని ఇతని నేహానా? అక్కడికీ తను యథాశక్తిగా 'క్లినిక్కు'కి పని జెబుతోనే వచ్చాడు అంతరాత్మ నోరునొక్కి.

ఈ వాదోపవాదాలన్నీ ఎందుకు బయల్దేరినయ్యో డా. రాజారావు కర్థం కాలేదు. ఎవరడిగారని తనని? ఫోటోలు తీయించుకు రమ్మనమని అడ్డమైనవాళ్లనీ ఎందుకు తరుముతున్నా'వూ' అని? ఎవరునిగ్గదీశారూ తనని? ఆ మాటకొస్తే, తను జాస్తిగా ఫోటోలు పట్టమ్మని సాగించిన తరవాతనే తనకెక్కువ పేరొచ్చింది; ఏదో ముంచుకొస్తుంటే ఆనకట్ట వేసినట్టూ ...మహ జాగర్తగా ట్రీట్‌మెంటు చేస్తున్నట్టూ... కర్ణాకర్ణిగా మ్రోగుతున్నది కూడాను చుట్టుపక్కల.

అంతవరదాకా ఎందుకూ? కోటిలింగానికి ఎంత తృప్తిగా వున్నదనీ తను మూడు ఫోటోలు తీయించినందుకు!

నిశ్చింతగా కన్నుమూసుకున్నాడు డాక్టరు. గాఢంగా నిద్ర పట్టేసింది.

డాక్టరికే తెలియదు; మనస్సు మహ చెడ్డది; తనకిష్టమయిన పని ఏదిగానీ, అది నజావయిందనీ, నబబయిందనీ, దాఖలాలతో సహా మనముందుంచి వొప్పిస్తుంది. అందాకా ఎందుకూ? ఒక దొంగనీ ఒక హంతకుణ్ణి నిలబెట్టి పలికిస్తిమా...ఆ దొంగతనమూ, ఆహత్యా న్యాక్రమమైనవేనూ అని, సహేతుకంగా, యుక్తి యుక్తంగా, కాదనేందుకు వీలు లేకుండా నిరూపణ చెయ్యగలదు.

* * *

'మీ తమ్ములంగారు సంచార మంత్రిత్వశాఖ నిర్వహిస్తో... ఏలూరు రోడ్లు సర్వేచేస్తో కాలక్షేపం చేసే బదులు...ఏదయినా వుద్యోగమొకటి సంపాదించుకుని రాచరికాలు వెలిగించగూడదూ?' అన్నాడు డాక్టరు వంకాయి కూరలో బఠానీలు రుచి చూస్తో.

'డైనింగ్‌హాలు'లో 'టేబిల్ మీల్స్' తీసుకుంటున్నారు డాక్టరు దంపతులిద్దరూ.

'వెన్న చేతులో బెట్టుకొని నేతికేడ్చినట్టుంది. చెట్టంత బావగారుండగా మా తమ్ముడికేం కొదవ? ఏదో వాకవారి చూపండిమరి' అని పింగాణీ ప్లేటులోకి 'క్యాబేజీ సూప్' వొంపింది రాజేశ్వరమ్మ.

'నేనా? ఆయనగారికా? ఉద్యోగ ప్రదానమా?' అన్నాడు డాక్టరు బిత్తరపోయి.


'రాత్రి అదే అనుకున్నాము.' అన్నది రాజేశ్వరమ్మ ముక్తసరిగా.

'ఏమని?' ప్లేట్లో 'స్పూను' అట్లాగే వుంచి భార్యారత్నం వంక ప్రశ్నార్థకంగా చూశాడు డాక్టరు.

'మీరు 'ప్రిస్క్రయిబ్' చేస్తున్న మందులే వేనకు వేలు ఖరీదుంటయ్యట. ఒక 'మెడికల్ స్టోర్సు' పెడితే నో? తమ్ముడు 'మేనేజిమెంటు' చేస్తాడు. ఆలోచించండి.'

'ప్లేట్లో స్పూను' మళ్లీ పని చెయ్యడం ప్రారంభించింది.

'అలా చెప్పు' ఏదో 'స్కీము' ముందే



తయారై వున్నదన్నమాట. నేను 'మెడికల్ స్టోర్సు' పెట్టి... నా దగ్గరకి వచ్చిన 'పేషెంట్ల'ందరినీ నా 'స్టోర్సు' లోకి వెళ్లి, అవుషధాలు కొనుక్కొమ్మని తరిమితే ... ఈ టవున్‌లో డాక్టరుగా నా పరపతేముంటుందిహనూ?'

'అబ్బ — మీ పేరు మీదుగా ఎందు కుంటుందండీ స్టోర్సు' నూ అమ్మాయి పేరనే తెరవవచ్చును. పేరు వాడిది లాభాలు మీవి? ఇంతని జీతమిచ్చండి వాడికి చాలు.'

డాక్టరు ఆలోచించాడు.

ఈ మధ్య 'క్లినిక్కు'మీద ఇప్పుడు కొంతా అప్పుడు కొంతా పైకం వెన కేసుకునే అలవాట్లు మెల్లి మెల్లిగా నాటుకుంటున్నాడేమో, 'బ్యాంకు పాస్ బుక్కు' అడపాదడపా చూచుకొంటు న్నాడు రాజారావు. అయిదువేల పై చిలుకు నిలవ తేలినప్పుడు, ఆరువేల అంకె మీదకీ, ఏడువేలదాకా పాడినతరవాత, ఏదో దుశ్శబ్దమనిపించి, ఎనిమిదివేల సంఖ్య మీదకే చూపు సాగారుతోంది.

'మరి దానికెంత పెట్టుబడి గావాలో ఏమిటో?' మొగ్గముందు కొప్పేపు నిళ్లు నమిలాడు డాక్టరు.

'ఆ మాత్రం మనదగ్గర లేకపోలేదు లెండి. తాడూ బొంగరం లేకుండా దిగుతామా?' కాగ్యేషుమంత్రి అనిపించు కొన్నది రాజేశ్వరమ్మ.

'సరే కానిమ్మను' 'వాష్ బేసిన్'లో చెయ్యి కడుక్కుని 'న్యాప్‌కిన్'తో మూతి తుడుచుకుని క్రిందికి దిగిపోయాడు డాక్టరు.

ఒక నమ్మకముంది డాక్టరికి. రామనాథం ఏ వ్యాపారం చేయించినా ధిగ్రమింగుడు వ్యవహారాలకి మాత్రం దిగడు.

ఇన్నాళ్లూ డాక్టరుగా ఉన్నతంగా బ్రతికాడు తను. ఇప్పుడు మెడికల్ స్టోర్సు పెడితే తప్పేముంది? తను పంచ మేషాలు లెక్కబెడుతున్నాడు గాని...తెలివి గల వాళ్లు వ్యాపారంచేసి లక్షలు పోగేసు కోవడం లేదూ? ఆ మాటకొస్తే వ్యాపారం కాని దేమున్నది? ఇరవైవేలు ఖర్చుపెట్టి 'యం. బి' చదివి, 'నేమ్ ప్లేటు' వెళ్లాడ వేసుకుని, నాలుగు రూపాయల మందు వాడి, వలభై రూపా యలు 'ఫీజు' రాబట్టుకోవడం వ్యాపారం కాదా యేం? వేషమెంత మార్చినా, విద్య లెన్ని నేర్చినా వ్యాపారంకాని వ్యాపాలాలెన్ని మసచుట్టూ తా నడుస్తున్నయ్యనీ! గల్లాపెట్టే, చిరా ఆవర్జాలూ లేకుంటే సరిపోయింది?'

ఈ తర్కంతో డాక్టరుగారి అంత రాత్మ నోరు మూసుకుంది.

'ఫులెన్‌పాంటు' 'వాపెన్‌షర్టు' మీదకి 'టర్న్' చేసుకుని టక టక మెట్లు దిగి పోయాడు డా. రాజారావు.

'సంజీవినీ మెడికల్‌స్టోర్సు' వెలిసింది. రామనాథం రొట్టె నేతిలో పడింది.

డా. రాజారావుకి దానితో ఏమీ సంబం ధం లేనట్టే లెక్క. 'డ్రగ్ స్టోర్ లైసెన్సూ' 'నార్కొటిక్ డ్రగ్గులకి 'ఎక్సైజ్ పర్మిట్టూ' అన్నీ రామనాథం పేరనే వున్నాయి.

మెడికల్ స్టోర్సులో అమ్మకాలు జాజ్వల్యమానంగా సాగుతున్నాయి. కొత్త నీటికి చేప ఎదురెక్కినట్టు చకచక అమ్మకాలు సాగిస్తున్నాడు రామనాథం. మొదటినెల వెయ్యి, రెండోనెల మూడు వేలు, ... అలా అలా పెరిగిపోయినయ్య మ్మకాలు.

అంతవరకూ డాక్టరు రాజారావు 'మెడికల్ రిప్రజంటేటివ్' లిచ్చిన సాంపిల్ ప్యాకెట్లలోనించీ, బిళ్లలుగానీ, 'వయాల్స్' గానీ, 'యాంపూల్సు' గానీ వచ్చిన పేషెంట్లకి విచ్చలవిడిగా ఖర్చు పెట్టే రివాజు. 'స్టోర్సు' పెట్టింది లగా యతూ, ఏ 'క్లయింట్లు' వచ్చినా ఫలాని 'డ్రగ్గు' తెచ్చుకోమని 'ప్రిస్క్రిప్షన్' వ్రాసివ్వడం సాగించాడు. వాళ్లు పక్కనే 'సంజీవిని మెడికల్ స్టోర్సు'లో నించీ కొని తెచ్చుకున్న తరవాత... అవి ఎలా వాడాలో ఓపికగా చెప్పి బెడద వదిలించు కుంటున్నాడు. దానితో డాక్టరు 'ఫీజు' ఎగవేసిందు చాలక, దర్జాగా అవుషధాలు సమేతూ జేబార్చుగా పట్టుకుపోయే పురానా మనుషుల తాకిడీ కాస్త తగ్గింది.

'పేషెంట్ల'కి కూడా తృప్తిగా వే వున్నదీ పద్ధతి.

ఎప్పుడేనా ఏ సన్నకారు 'పేషెంటు' కేనా ఆసుపత్రి మందిచ్చి పంపుగామని చూచినా, 'మెడికల్ సాంపుల్స్' బీరు వాలో బొత్తిగా కనిపించడంలేదు డాక్టరికి.

డా. రాజారావుకి చటుక్కున స్ఫురిం చింది. రామనాథం ఆశాపాతకుడు. ఆసు పత్రిలో వున్న 'సాంపుల్స్' కూడా 'స్టోర్సు'కి పట్టించేస్తున్నాడేమో దారు ణంగా. అవి అమ్మకూడదు నిజానికి, ఆ ప్యాకెట్ల మీద, ఇది 'డాక్టరికిచ్చిన నమూనా — అమ్మకానికి కాదు' అని యింగ్లీషులో అచ్చుగొట్టి వుంటుంది కూడాను.

'సాంపుల్స్ ఏమవుతున్నాయా?' అని రాంపవుండర్ని అడగుదా మనుకున్నాడు, కాని ఎందుకో అడగలేదు, అడిగినట్ట యినా, రామనాథం మోసుకుపోతున్నాడని బైటపెట్టక మానడు. ఆ పైన రామ నాథాన్ని నిలెయ్యాలిశి వస్తుంది. తరవాత నడిచే తంతు చాలా చికాకుతో కూడుకున్న వ్యవహారం. రామనాథమంటే డాక్టరుకి ఒక విధంగా అసహ్యమూ కాస్త భయం కూడాను. మెదలకుండా ఊరుకున్నాడు.

తరవాతనిపించింది, సాంపుల్సమ్ముకో వడం తనకే యిష్టమేనా కొంపతీసి?

ప్రాక్టీసు యధావిధిగా సాగిపోతూనే వుంది. చెదురుగా వస్తున్న పదులూ వందలూ ఇంటి వాడకానికని యెప్పటి కప్పుడు ఖర్చయిపోతూనే వున్నాయి మామూలు ధోరణిగ. 'ఎక్స్-రే క్లినిక్కు' మీదా, మెడికల్ స్టోర్సు మీదా వస్తున్న లాభాలు వేలమీద వుంటున్నాయి. అది రాగానే చేజిక్కించుకుని చెదిరి పోకుండా 'బ్యాంక్ ఎక్కవుంట్' కెక్కించి జాగర్త పడుతోంది రాజేశ్వరమ్మ.

* * *

ఆ మధ్య ఒకసారి 'ఎక్కవుంటు' తిరగెయ్యటంలో, అందులో చూపిన లాభం కన్న ఎక్కువ మొత్తం తనకు ముడుతు న్నదని గమనించాడు డాక్టరు. ఎక్కువ ఎలా ముట్టజెబుతున్నాడబ్బా? చిత్రం గానే వుంది.

ఈ మెడికల్ స్టోర్సు పెట్టిన తరు వాత రామనాథాన్ని చూడటమంటే కాస్త బెరుగ్గానే వుంది డాక్టరికి. ఎక్కడ ఏ మురుగు కాలవలోకి దింపుతున్నాడో అన్న భయమే!

ఈలోగా ఒక వొడిదుడుకు వ్యవహారం బయట పడింది. ఒక 'హార్టు పేషెంటు'కి గుండె నొప్పి కనిపిస్తే 'పెథిడ్రిన్' తెచ్చుకొమ్మని 'ప్రిస్క్రిప్షన్' వ్రాసిచ్చాడు డాక్టరు. 'సంజీవినీ మెడికల్ స్టోర్సు' నించీ మూడు రూపాయ లిచ్చి కొనుక్కు తెచ్చుకొన్నాడు. అది కంట్రోలు లయిన డ్రగ్గు. ముప్పావలాకన్న యెక్కువమ్మగూడదు. రామనాథం ... వీడి కక్కుర్తి మండ...తనకి తెలీకుండా అవుషధాలు 'బ్లాక్' లో అమ్ముతున్నాడా కొంప దీసి? దినం మంచిదని తెల్లవార్లూ దొంగిలించినట్టుంది! అవలక్షణం గలవాడికి అక్షింతలు వేస్తే, నెత్తిమీద నించీ తన నోట్లో వేసుకున్నట్టున్నాట్ట!! మొన్న 'స్టోర్సు'లో ఒక బేడ వాటా తీసుకోమన్నాడతన్ని. అప్పటినించీ పుట్టిందా ఈ బుద్ధి!

తళుక్కున మెరిసింది, నిన్న ఎక్కౌంట్లు చూస్తుండగా తన కొచ్చిన ధర్మసందేహం...ఏదీ?...పద్దు లేని లాభాలు తన కెలా దఖలు పడుతున్నయ్యా అన్న మీమాంస...ఇప్పుడు తీరిపోయింది.

ప్రభువు మెత్తనైతే గుర్రం మూడు కాళ్ళతో నడుస్తుందిట. రామనాథాన్ని చివాట్లు వెయ్యాలి. ఈసారి బాగనే కోపం వచ్చింది డాక్టర్‌కి. ఇట్లాంటి నకిలీ వ్యవహారమంటే తనకి కంపర మెత్తుతుంది.

దూకుడుగా మెట్లెక్కి రాజేశ్వరమ్మ మీద విరుచుకుపడ్డాడు.

అంతా వింది రాజేశ్వరమ్మ. 'మెడికల్ స్టోర్సు' పెడితే లక్షణంగా డబ్బు చేసుకోవచ్చును అనుకున్నదామె. అంతే. అందులో తప్పేముందీ? కాని వక్రమార్గాన ఆర్జించుకోవాలన్న కక్కుర్తి ఆమెకే కోశానా లేదు. తమ్ముడెందుకిలా అడుగడుగునా పెనిమిటి కిష్టంలేని అడ్డదార్లు తొక్కుతున్నాడో అర్థంకాలేదామెకి.

డాక్టరూ తొందరపడ దలుచుకోలేదు. అంతకీ...బ్లాక్‌లో మందులమ్మి కురదలా జేబులో వేసుకుంటున్నాడా అంటే ఆదేం లేదు. అదంతా డాక్టరికే ముట్టచెబుతున్నాడు.

ఆ దుస్సంకల్పమే వుంటే డాక్టరుకి తెలీకుండానే, చీకటిబజార్లో అవుషధాలమ్ముకుని, లెక్కలలో కంట్రోలు రేటుకే అమ్మినట్టుచూపి అదనపు పైకం చల్లగా గుటకాయ స్వాహా చెయ్యొచ్చును గదా బావమరిది? దొంగతనంలో మళ్ళీ కొంత నీతి నిజాయితీ! ఇతగాడికి తనకేదో ఐశ్వర్యం తవ్వి తలకెత్తుదామని తాపత్రయం దేనికీ? ఆ తపనమీద అప్రాచ్యపు పనులికి దిగి, తన పరువూ ప్రతిష్ఠ గంగలో కలపటం దేనికీ?

డాక్టరుకి అనుభవం లేదుగాని, కొందరికి అడ్డకోలుగా డబ్బు నొల్లడమంటే మహాసరదా. అట్లాంటి అవకాశాలు జారవిడుచుకున్నప్పుడల్లా పశ్చాత్తాపంతో కుమిలిపోతారు. ఫస్టుతారీఖున టంచన్‌గా వచ్చే జీతపురాళ్ళు మట్టి మశానమూ. టేబిలుకిందనించీ అంది పుచ్చుకునే పదిరూపాయిల నోటు బెల్లంముక్క, మార్కెట్లో కొని సంచిలో వేసుకునే మామిడికాయ వెల ఒక అణా కోరడిపక్కనే పోతేపోతే...తోటమాలీ కన్నుగప్పి కోసుకున్న మామిడిపిందె ఖరీదు ఒకరూపాయి. దానిరుచి చెప్పడానికి వీలులేదు!

'ఆ పాపపు సొమ్మేదో నువ్వే తీసుకో', అని రామనాథం మొహాన్ని కొడదామనుకున్నాడు డాక్టరు. కాని—

'నేను ముదలకిస్తాలెండి... మీ రూరుకోండి...నలుగురూ చేస్తున్నపనే గవును గోల! అంచాత 'బ్లాక్'లో మందులమ్మడమనేది మీ రనుకున్నంత మహాపరాధం కాదనుకుంటున్నాడేమో తమ్ముడు. గోరంత వుంటే కొండంత చేస్తున్నారు మీరు మరీన్నూ' అని సాగతీసింది రాజేశ్వరమ్మ.

డాక్టరు చల్లబడ్డాడు.

రాత్రి భోజనాలదగ్గర కూచున్న తరవాత ఆయనకోపం పూరాగా కాకపోయినా చాలాభాగం దిగజారింది. కాలీఫ్లవర్ పెరుగుపచ్చడి మహాపసందుగా కుదిరింది. ఒకటికి రెండుసార్లు మారు వడ్డించుకోవడంలో ముఖ్యాంశం అడుగున పడిపోయింది.

ఆఖర్న...ఎట్లాగయితేనేం...తెగించి... మందలింపుగా—

'రామనాథం—డ్రగ్గులు 'బ్లాక్' చేసే వుసీ—ముఖ్యంగా 'కంట్రోలు'యిన 'పెథిడ్రిన్. మార్ఫియా' లాంటివి. అవుట్టు నలుగురి నోళ్ళలోనూ పడినట్టయినా...అదుగో ఆ డ్రగ్గిన్‌స్పెక్టరు పాణిగ్రాహి చండశాసనుడు. మన స్టోర్సు 'బ్లాక్‌లిస్టు'లో పెట్టినా పెట్టవచ్చు. అంతేనా? 'స్టోర్సులాక్‌చేసి' 'డ్రగ్ లైసెన్సు' రద్దుకి పైకి వ్రాసి ప్రాసిక్యూట్ చేసినా చేస్తాడు. ఏం చెప్పగలం? 'క్యాన్సిల్' చెయ్యనీ నాకు ఖాతరు లేదు, కాని ఎంత తలవంపులు! పేరు నీదైనా 'స్టోర్సు' నాదని ఎవరికి తెలియదు? వచ్చిన పేరు చచ్చినా పోదుస్మీ, మంచి మైలు దాటదు, చెడుగన్నావ్వూ పూరువాడవా మోగుతుంది. నేను జిల్లా 'మెడికల్ ప్రాక్టీషనర్స్ యూనియన్'కి ప్రెసిడెంటుని కూడాను ఖర్మ. డాక్టర్లు వెలగబెట్టాలిసిన నీతి నిజాయితీని గురించి 'లెక్చర్లు' దంచుతున్నాను. లేని డబ్బుకోసం ఉన్న పరువు జూదంలో కాస్తే రెండూ ఊడి పక్కాబోగలవు. సంతలంజని నమ్మి ఇంటి ఇల్లాలిని వొదులుకున్నట్టవుతుంది జాగర్త' అని సన్నసన్నగా హితబోధ చేస్తున్నట్టభినయించి, జేలగా నవ్వి తేల్చిపారేశాడు డాక్టరు.

ఈయనేమయినా వాసన పసిగట్టాడా యేం చెప్మా అనుకొంటూ, పులుసులో ములక్కాడలు చీల్చాడు రామనాథం.

'అబ్బే — నేను అవుషధాలేవీ రహస్యంగా అమ్మటం లేదునమ్మండీ' అని పాము చావకుండా కర్ర విరక్కుండా, ముక్తసరిగా సమాధానమిచ్చి, మాట మార్చి, భోజనం ముగియగానే మామూలుగా కాస్సేపు పిచ్చాపాటీ వేసుకునే అలవాటుకి భిన్నంగా, అవుట్టు, ఏదో అర్జంటుపని వున్నట్టు, కండవా భుజమీంద వేసుకుని, గబగబా మెట్లు దిగి బైటికి చక్కాపోయాడు రామనాథం.

రామనాథం అబద్ధం చెప్పలేదు. తెలివి తక్కువ వాళ్ళు సూటిగా అబద్ధం చెప్పి దొరికిపోతారు. బుర్రలో గుంజున్నవాడు మాట మెలేస్తాడు. 'రహస్యంగా నేనేమీ అమ్మటం లేదూ' అన్నాడు రామనాథం, అది అక్షరాలా నిజం. 'బ్లాక్' లో బహిరంగంగానే అమ్ము

తున్నాడు మందులు. ఇంకో బ్లాక్ ఏమిటి నా మొహం! అంతా వైటే!! అదీ అతని 'థియరీ.'

వెనక ఒకసారి చలమయ్యగారి షావుకారీ కొట్లో సారథ్యం వెలిగిస్తున్నప్పుడు, పంచదార చీకటిబజార్లో అమ్ముతున్నట్టు కేసొకటి వచ్చిపడింది. రామనాథం సాక్ష్యమివ్వాలి సొచ్చింది. ఆమట్ను బోనెక్కి అడ్డగోలుగా వాదించాడు. 'అమ్మేవాడు కొనేవాడూ ఉభయులికీ ఇష్టమై జరిగిన మార్పిడీ నేరమెట్లా అవుతుందంటీ?' అని అతని వాదం. ఆమట్ను బెంచీకటూ యిటూ వళ్ళకోట్లు వేసుకుని కంఠశోష పడుతున్న ప్లీడర్లిద్దరూ తెల్లమొహాలు వేశారట!

మేడమీద పక్కవరండాలో క్రోటన్ కుండీల మధ్య నడిచే ఇష్టాగోష్ఠిలో రామనాథం కొన్ని ప్రమాదకరమైన సూత్రాలే వికరువుపెడుతూ వచ్చాడు. నేరమంటే ఒక వ్యక్తివల్ల మరో వ్యక్తికి జరిగే అన్యాయంట. 'కొనేవాడూ అమ్మేవాడూ లలోచీ అయితే పట్టిచ్చేవాడేడీ?' అంటాడు.

ఇది మంచి సెబ్బరా అని స్పష్టంగా గీట్లు కొట్టుకొని కూచునే మనస్తత్వం డాక్టరిది. ఆ గీతలు అటూయిటూ కాస్త కదిలినయ్యా, విలవిలలాడిపోతాడు. ఒక్కొక్కసారి రామనాథం ఆ గీతలు మసిగా చెరిపెయ్యడానికీ జంకడు.

అసలు 'స్టోర్సు' తాలూకు పద్దులే రెండురకాల 'రిజిస్టర్ల'లో నమోదవుతున్నాయని డాక్టరికి తెలియదు. 'సేల్స్ టాక్స్ ఆఫీసరు' తణిఖీకని దాఖలు చేసేవి ఒకసెట్టూ, నిఖార్సుగా ఎంత మిగులుతున్నదో తేల్చి చూపేది మరొకసెట్టూ వేరువేరు. 'లేకపోతే వ్యాపారంచేసి మిడికి నట్టే' అన్నాడొకసారి రామనాథం. అదీ రాజేశ్వరమ్మతో. డాక్టరుతో కాదు.

'సరేలే. ఈ వివరం బావకి తెలీనీకు' అని సరిపెట్టేసిందామె. 'మాటిగా పోవాలెనంటే నక్షత్రకుడెన్ని గుంటచిక్కులు పెట్టాడూ?' అని సత్య హరిశ్చంద్ర నాటక మొకసారి స్మరించుకున్నది కూడాను.

ఇంచుమించు వారాని కొకసారన్నా రిజిస్టర్లు తిరగేయడంతో ఏ 'డ్రగ్గు' ఎంత 'స్టాకు'లో వున్నదీ డాక్టరికి జ్ఞాపకముంటోనే వుంది. వైద్య పరిశోధనలు నానాటికీ ముందడుగు లేసుకొంటూ పోతున్న యుగమాయెను: 'మెడికల్ జర్నల్స్' ఎప్పటికప్పుడు అధ్యయనం చేసుకొంటూ కొత్త కొత్త వ్యాధులికి కొత్త కొత్త మందులు సరేసరి ... పాతరోగాలకే సరి కొత్త మందులు...పటుత్వంగలమందులు... వాడే అవసరం గుర్తించి...'ప్రాక్టీసు' నడుపుకొంటూ పోయే పద్ధతి డా. రాజారావుది. ఈమధ్య ఆ ప్రిన్సిపుల్‌కి భిన్నంగా గడితప్పి నడుస్తోందాయన కలం. ప్రిస్క్రిప్షన్ చీటీ వ్రాసేముందు... 'సంజీవినీ మెడికల్ స్టోర్సు'లో అమ్ముడుపోకుండా నిలవున్న ఔషధాల తాలూకు జ్ఞాపకాలు... అనుకోకుండా మెదులుతున్నాయి డాక్టరు మెదట్లో! ఏ వ్యాధికే 'డ్రగ్గు' చక్కగా పనిచేస్తుంది? అన్నయోచనా ప్రసంతికి అడ్డంగా, సంజీవిని మెడికల్ స్టోర్సులో మురిగిపోతున్న మందుల ప్యాకెట్లూ... పాతగిల్లి విడుదలకోరుతున్న యాంపూల్సూ నిలబడుతున్నాయి.

డాక్టరుకి మహా చికాకుగా వుంది. తన ఇంటో ఆసుపత్రికి...బైట నడుస్తున్న మెడికల్ స్టోర్సుకి బాహ్యంగా సంబంధం లేకపోయినా ... ఆ రెండు బాంధవ్యాలూ డాక్టరు మనసులో... తప్పనిసరిగా...ఆయనకి తెలీనంతగా...పెనవేసుకు పోతున్నాయి క్రమక్రమేణా. ఇన్నాళ్ళా రోగిమీదా రోగమ్మీదా కేంద్రీకృతమౌతూ వచ్చిన శ్రద్ధాసక్తులు, ఈనాడు, అంతకు కొంత 'యక్స్-రేక్లినిక్కు'కిపని కలిపించడమ్మీనా, మెడికల్ స్టోర్సుని కూడగట్టుకుని రావడమ్మీదా...ప్రసరించకుండా...పల్చబడకుండా జాగర్తపడటం డాక్టరికి...మానసికంగా వే అనుకున్నా...ఓ పట్టాన సాధ్యం కావడం లేదు. సాధ్యం కాదు కూడాను. మనస్సు మహా క్లిష్టమైన యంత్రం, అందులో ఎన్ని స్వార్థాలు. ఎన్ని యుక్తులు, ఎన్ని జిత్తులు మారువేషం వేసుకుని పెత్తనం చెలాయిస్తాయనీ? అవసరమైనప్పుడది వాదికిందా ప్రతివాది కిందా విడిపోగలదు. అంతేనా—వాళ్ళిద్దరూ తలపట్లు పట్టుకుంటుంటే విడదీసి...వాదోపవాదాలు సావధానంగా విని ...జాగర్తగా తీర్పు లిస్తున్నట్టు అభినయించే జడ్జీగారిని గూడా సృష్టించి బెంచీమీదకి పంపుతుంది.

'ఈ రామనాథం ఎన్ని బెడదలు తెచ్చిపెట్టాడూ?' అని డాక్టరు స్వగతంగా చీదరించుకున్నాడే గాని...అతగాడు తన చెవులు పట్టుకుని ఆడిస్తున్నాడని కావేష్షి పెంచుకుంటున్నాడేగాని...రామనాథం గుప్పిట్లో ఇరుక్కుపొమ్మని తనని శాసించిందెవరుట? మనిషి తన పతనానికి కారణాలు బాహ్యంగానే వెదుక్కుని చక్కా వూరుకుంటాడు. తనలో దాగుడు మూతలాడుతున్న దవుర్బల్యాల వంక ఘస్సే చూపు సారించడు. చిత్రం!



'జిల్లా మెడికల్ కాన్ఫరెన్స్' 'ప్రెజెంట్' చెయ్యాలనుకుంటున్న 'నోట్సు' తయారు చేసుకున్నాడు డా. రాజారావు. 'పెన్సిలిన్ ఇంజక్షన్లు' ఇప్పుడు సర్వే సర్వత్రా వాడుతున్నారు డాక్టర్లు. కాని 'ఇంజక్షన్' ఇవ్వగానే కొంతమంది రోగులు 'షాక్' వచ్చి గిర్రున తిరిగి పడిపోతున్నారు. అందువల్ల 'ఇంజక్షన్' ఇచ్చేముందు 'పెన్సిలిన్' రోగి ఒంటికి పడుతుందా పడదా అని అలా చూసుకోవలసివస్తోంది డాక్టర్లు. ఈ 'పడక పోవడా'న్ని 'ఎలర్జీ' అంటున్నారు డాక్టర్లు, దానిమీద పరిశోధనలు జరగ్గా... 'పెన్సిలిన్ ఆయింటు మెంటు' వరుసగా వాడే 'పేషెంట్లు' సర్వసాధారణంగా ఈ 'ఎలర్జీకి' గురి అవుతున్నారని తేలింది. ఆ 'ఆయింటు మెంటు' చర్మానికి అడుగుభాగంలో ఒక పొరని పారకించి ఏర్పడి ... 'ఇంజక్షన్' ఇవ్వగానే 'రియాక్షన్' ఇస్తోందని కనిపెట్టారు. అందుచేత, 'పెన్సిలిన్ ఆయింటుమెంటు' వాడకం నిషేధించాలిసిన అవసరమెంతేనా వుంది. ఆ పాయింటు 'నోట్సులో' వ్రాసుకున్నాడు డా. రాజారావు.

బయల్దేరేముందు 'నోట్సు' ఒకసారి తిరగెయ్యటంలో ఏమి స్ఫురణ కొచ్చిందో మరి, చివ్వున 'నోట్సు'లో ఆ భాగం కొట్టిపారేసి కాగితాలు పంట్లాంజేబులో కుక్కేసి 'కాన్ఫరెన్సు'కి వెళ్లిపోయాడు.

'కాన్ఫరెన్సయిం' తరవాత, సాయంత్రం 'క్లబ్బు'లో 'లాన్'మీద కూర్చుని 'గోల్డ్ స్పాట్' తాగుతూ తిరిగి ఆలోచించుకున్నాడు. తనెందుకు ఆ భాగం కొట్టేసినట్టు? 'కాన్ఫరెన్సు'లో ఎందుకు ఆ విషయం చెప్పుకోలేదు తను? ప్రసక్తాను ప్రసక్తంగా పెన్సిలిన్ అయింటు మెంటు 'నిషేధించాలి' అని తను ప్రచారం చేసుకుంటూ పోతే ... 'సంజీవిని మెడికల్ స్టోర్సు'లో నిలవున్న 'పెన్సిలిన్ ట్యూబు'లు అమ్ముడుకావన్న భయం లోపల పనిచేసిందా కొంపతీసి?

ఈ రామనాథం తన వ్యక్తిత్వాన్నే కలుషితంచేసి వదలిపెట్టినట్టున్నాడు. 'కీ' ఇచ్చి వొదిలినట్టు అతని కిష్టమొచ్చిన విన్యాసంలో తన వూహాపోహలు మెలితిరిగి పోతున్నాయి ఖర్మ. తను పాపకూపంలో పడిపోతున్నాడా? ఇంతాజేసి

# సంఘర్షణ

'పెన్సిలిన్ ఎలర్జీ'ని గురించిన పరిశోధన అప్పుడే ముగిసినట్టు లెక్కా? కొన్నాళ్ళయింతరవాత...వెనక్కి తిరిగి...'పెన్సిలిన్ ఆయింటుమెంటు'లో దోషమేమీ లేదని తేలనూవచ్చును. ఎన్ని చూట్టంలేదూ? 'రిసెర్చి'కి అంతేముంది? డాక్టరుగా తనుచేసిన ద్రోహ మేమున్నదీ ఇందులో!

తనపిన్న తానే సరుకుని ... ఒక 'గార్డినాల్' మాత్ర వేసుకుని, 'సీలింగ్ ఫాన్' మీటనొక్కి, 'పుతన్‌రగ్గు' మెడ మీది కంటా లాక్కుని గాఢంగా నిద్ర పోయాడు డాక్టరు.

* * *

ఆసుపత్రి 'కన్సల్టేషన్ రూం'లో కూచున్నాడు డాక్టరు. 'కాఫీ హోటల్' సర్వరొకడు వచ్చాడు. రక్తహీనంగా బలహీనంగా వున్నాడు. వైన వైనాలుగా అతగాడు చెప్పింది విన్నాడు డాక్టరు.

మలపరీక్ష అయినతరవాత కడుపులో పాములున్నాయని నిర్ధారణ కొచ్చాడు డాక్టరు. 'పెప్పరజిన్ సిట్రేట్' బిళ్లలు తెచ్చుకోమ్మని 'ప్రిస్ క్రిప్షన్' వ్రాసిచ్చాడు. 'సంజీవిని స్టోర్సు'కి వెళ్ళి దానికి బదులు 'సాన్‌టానిన్' తెచ్చుకున్నాడు పేషెంటు

'మీరు వ్రాసిచ్చింది లేదన్నారండి ... ఇదీ దానికిలాగే మందేటంట' అన్నాడు వాడు.

డాక్టరు ఆలోచించాడు. మొన్న మొన్ననే 'పెప్పరజిన్ సిట్రేట్' 'కన్‌సైన్‌మెంటొ'కటి వచ్చినట్టు బాగా గుర్తు—'డిస్ట్రిబ్యూటరు' 'స్టోర్సు' ముందు 'డెలివరీ వాన్' మీదనించి 'పేకేజీ పెట్టెలు' దింపుతుండగా 'రవుండ్సు'లో తాను స్వయంగా చూశాడు కూడాను. అప్పుడే అయిపోయినయ్యా? అసంభవం. వాడి వ్యాధికి 'సాన్‌టానిన్' నయితం పని చేస్తుంది. కాని, దరిమిలా ... దానికి ప్రత్యామ్నాయంగా వచ్చిందీ...ఇంతకన్న రూఢిగా గుణ మివ్వగలదీ 'పెప్పరజిన్ సిట్రేట్', రామనాథం తన్నువాడిన మందివ్వక 'సాన్‌టానిన్' ఎందుకిచ్చాడో టింగా అర్థమయింది డాక్టరికి. ఆ 'స్టాక్కు' బియ్యముదాటి నిల్వలా పేరుకుంటున్నాయి గావును—'స్టోర్సు'లో.

ఆలోచన వొకకొలిక్కి రానేలేదు. 'ఇంజక్ష'నిచ్చి 'పేషెంటు'ని పంపేశాడు.

తరవాత తరవాత గుర్తుకొచ్చింది డాక్టరికి. 'ఎల్యుమినా' దోషమున్న 'పేషెంట్ల'కి 'సాన్‌టానిన్' 'పడదు' అని 'ప్రిస్క్రయి'బ్ చేసింది అదికాదు గదా అన్న భరోసామీద అతని పేరుదా పరీక్షకి పెట్టలేదు తను. దాంతో వాడిరోగ మెంతకీ లొంగుబాటుకి రాలేదు. నాలుగు రోజు లనుకున్నది ఇరవైరోజులు పట్టిందని ఆఖర్న తన 'సాంపుల్స్'లోనించి 'పెప్పరజిన్ సిట్రేట్' వాడిన తరవాతనే గుణం కనిపించింది. వాడికి 'హోటల్ ప్రొప్రయిటరు' ఇరవై రోజులు నాగా వ్రాశాడు పాపం. 'నన్నేమి చెయ్యమంటావురా!' అని నిష్ఠూరంగా మొహం పెట్టాడుగాని, డాక్టరు లోలోపల విలవిల్లాడి పోయాడు. ఇంకర నడకలు నడిచే అలవాటు లేని వాడికి దాన్నంత క్రూరంగా పోవాలిసొస్తే, ఎవరో గొంతు నులిమేస్తున్నట్టు గింగిరాలు తిరిగిపోతాడు! స్వయంకృతాపరాధానికి శిక్షగా వాడి దగ్గరనించి దమ్మిడీ ఫీజా తీసుకోలే దక్కడికీనూ.

ఇలా వొకటేమిటి... టైఫాయిడొస్తే 'టెట్రా సైక్లిన్ సిరప్' ఇచ్చా వొక పేషెంటు. అంతకన్న గుణమిచ్చేదీ ... వెయ్యగానే పనిచేసేది 'క్లోరోమైసిటిన్ కాల్ సిరప్' ప్రిస్క్రయిబ్ చేశాను తను. ఈ రామనాథం ... అక్కడ 'స్టోర్సులో' ఖరాగా కూచుని...ఏమీ ఎరగనట్టు ... ఇక్కడ ఆసుపత్రిలో తన వైద్యాలన్నీ తారుమారు చేస్తున్నాడు ద్రాష్టుడు!

రాత్రి భోజనాలకిముందు రామనాథాన్ని పట్టుకుని కడిగేశి వదలిపెట్టాడు. తాను వొకటి వ్రాశిస్తే అతగాడు ఇంకోమందు చేతిలోపెట్టి పంపిన సందర్భాలన్నీ ఏకరువు పెట్టాడు.

'మీరు వ్రాసిన 'పెప్పరజిన్ సిట్రేట్' స్టాక్కులో వున్న దనుకోండి. 'సాన్‌టానిన్' మురిగిపోతోంది మరి. అది ముందు వొదిలించుకోవాలి గదాని?...' తలగోక్కున్నాడు రామనాథం.

'అంటె నీ వుద్దేశ్య మేమిటి? 'ఫలాని మందు' అని 'ప్రిస్క్రయిబ్' చేశేది

నువ్వా నేనా ? నీ ఇష్టమొచ్చినమందులు నువ్విస్తుంటే ఇక నేనెందు కిక్కడ ?ఈ ఆసుపత్రికూడా నువ్వే నడుపు. నేను జపంచేసుకుంటూ కూచుంటాను.' అని ఒక్క కసురు కసిరాడు. డాక్టరు రాజారావు మొహం కండలుబ్బినై.

'మీ ఇష్టం...ఏదిమ్మనమంటే అదే ఇస్తా...నాదేం పోయిందీ ? అసలు మీ రొకసారి 'స్టాక్సు' విడివిడిగా పరిశీలించి ఏవేవి 'టయిం ఎక్స్‌పయిర'వుతున్నాయో..'

అరోణక్తిలో చ(రుమన్నాడు డాక్టరు.

'శాట్' — స్టాక్సూ చట్టుబండ లూను. నా ఇష్టమొచ్చిన మందు నేను 'ప్రిస్క్రయిబ్' చేస్తాను. ఏది రాస్తే అదివ్వు. అది 'స్టోర్సు'లో లేకపోతే లేదనిచెప్పు. ఇంకొక 'స్టోర్సు'కి వెళ్లి తెచ్చుకుంటాడు. అంతేగాని నీ బోడి పెత్తనమొకటా యిందులో?' రెచ్చిపోయాడు డాక్టరు.

గుక్కిళ్లు మింగి బిరబిరా మెట్లు దిగి పొయ్యాడు రామనాథం.

తరవాత డాక్టరికి పశ్చాత్తాపం ముంచు కొచ్చింది. రామనాథాన్ని అనుకోవడం దేనికి? తనూ నిజానికి కొంత అస్తవ్యస్తంగనే 'ప్రిస్క్రయిబ్' చేస్తున్నాడు డ్రగ్గులు. తనకేదో వారగబెడదామని అతగాడు అడపాదడపా బురదలో అడుగు వెయ్యనూ, తనచేత మొహం వాచేలా చివాట్లు తిననూ జరుపుతున్న తంతు, అతనేదో తనపట్ల అపచారం చేస్తున్నట్టు తెపతెపకీ నోరువేసుకోవడం బాగుండలేదు, ఏదో బావమరి కాబట్టి తలవొంచుకుని పోతున్నాడు మానవుడు, అమట్నే పారిపోకుండా, కాలునిల్రదొక్కుకుని, 'నువ్వొకటి వ్రాస్తే నేనొకటివ్వడం చూస్తుంటివిగదా...ఎందుకు తిరగ్గొట్టలేదూ? అమందే పట్టమ్మని ఎందుకు పట్టుబట్టలేదూ?' అని ఎదురుదాడిచేస్తే...తన నోటికి తాళం పడదూ? ఈ వ్యాపారంలో తనూ రామనాథమూ లాలూచీ అన్నగుట్టు గుట్టుగా వున్నంత సేపేగాని...అవాసెన కాస్తా తొలగించి కుండ బద్దలుకొడితే మెతుకులు చెల్లాచెదరై పోవూ?

డాక్టరికి బెంగపట్టుకుంది. తను ఇట్లా దిగజారిపోతున్నాడేమిటి?

మెట్టుకి ... ఈ వ్యాపారంలో తల [illegible]

పద్ధతులు ఇదివరకంత వుదారంగా, ఉన్నతంగా, ఖచ్చితంగా నడుస్తున్నాయా అంటే లేదనే చెప్పుకోవాలిసొస్తుంది. తన బుద్ధి పెడతలబడుతోందా యేమిటి చెప్మా? కంపనబడ్డ కాకిలా గిలగిలకొట్టు న్నాడు డా. రాజారావు. తెపతెపకీ 'బ్యాంక్ ప్యాస్ బుక్కు'లోవున్న అంకెలమీదకి దృష్టిపోతోంది. బుద్ధి గడ్డితింటోంది! ఏమి చెయ్యాలి?

* * *

కొయ్య గుర్రమెక్కి ఊగుతున్నాడు గోపీ.

చారల పైజమా వేసుకొంటో, 'ప్రయివేటు మేస్టారు రాలేద్రూ?' అని కళ్లెర్రజేసి గదమాయించాడు డాక్టరు రాజారావు.

'మేష్టరు రాలేదు నాన్నా' అన్నాడు గోపీ, ఊగడం ఆపి.

'మేష్ట రబ్బాయికి జ్వరమటండీ. మూడు రోజులనించీ రావటం లేదు. ఎలా వుందో పాపం?' అని టీ అందించింది రాజేశ్వరమ్మ.

చట్టున స్ఫురించింది డాక్టరికి. అమధ్య మేస్టారు కుర్రాణ్ణి తీసుకొచ్చాడు ఏదో జ్వరమని. లోగడ ఆయనెప్పుడు వచ్చినా తన ఆసుపత్రిలో మందులే ఉచితంగా వాడనూ, 'ఫీజీ'వ్వ బోయినా తిప్పగొట్టనూ జరుగుతున్నదేను. ఈసారి అందరితోపాటు అలవాటుగా ఆయనకి 'ప్రిస్క్రిప్షన్ చీటీ వ్రాసిచ్చాడు. 'యాంపూల్స్‌కొని తీసుకొచ్చాడాయన. నాలు 'గింజక్షన్లయి'న తరవాత ఆయన మళ్లీ రాలేదు కుర్రాణ్ణి తీసుకుని. [illegible] వ్యాధి తగ్గుముఖం పట్టగానే రోగులు తన దగ్గరకి రాకపోకలు తగ్గించడం అనవాయితీ వున్నదేను. అంతే అనుకుని పట్టించుకోనేలేదు తను.

మేష్టరు పెద్దవాడు; పెదవాడు; బహుకుటుంబీకుడు. భారంగా సంసార మీడుస్తున్నవాడు.

ఏమయిందో ఏమో పాపం. సొంతకారు వేసుకుని మేస్టారింటికి వెళ్లాడు తిన్నగా.


ఇల్లు వానా దరిద్రంగానూ వుంది; అక్షరాలా అయ్యవారి నట్టిల్లు, కుర్రవాడు కుక్కి మంచంమీద పడివున్నాడు; ముక్కాలిపీటమీద మందులూ అరఖులూ పేర్చిపెట్టి వున్నాయి, ఇంట్లో అంతా గాబరాగా వున్నారు.

మేస్టారు క్షమించమని ప్రాధేయపడ్డాడు డా. రాజారావుని. వారంరోజులు చూచి...జ్వరమెంతకీ తగ్గకపోగా...ఇంకో డాక్టరి దగ్గర ట్రీట్‌మెంటు ప్రారంభించాడు. అదీకథ.

డాక్టరికి కోపంరాలేదు. సిగ్గువేసింది పైగా.

కొత్తడాక్టరు 'ప్రిస్క్రయిబ్' చేసిన 'డ్రగ్స్' మిటాని ముక్కాలిపీటమీద వున్న 'స్లిప్పు' పరిక్షగా చూచాడు డా. రాజారావు, స్ట్రెప్టోపెన్సిలిన్ వ్రాసివుంది! తలకొట్టేసి నట్టయింది. అది న్యూమోనియా అని తెలిసిన్నీ, తను అన్నాళ్లూ [illegible]

(64 వ పేజీ చూడండి)



మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సాతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!

DOL-327 TEL



వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టరు



స్టాండర్డ్
(గ్యారంటీతో)
నెలకు రు. 5/-వంతున
చెల్లించి, 3 బ్యాండ్ ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ పొందండి. ప్రతి గ్రామమునకు పట్టణమునకు పంపగలము. వివరములకు:

AMBA AGENCIES (60)
Model Town, Delhi—9.



1970 లో మీ అదృష్టము

మీరు ఒక పోస్టు కార్డు మీద ఏదే పుష్పము పేరునైనా వ్రాసి, మీ అడ్రసు తెలుపండి. వెంటనే మీకు రాబోవు పన్నెండునెలల్లో జరుగు



ముఖ్య సంఘటనలు అనగా వ్యాపారంలో లాభ నష్టాలు, సర్వీసులో ప్రమోషన్ & ట్రాన్స్‌ఫర్, పిల్లల జననం, వివాహం, సుఖ సంతోషాలు మరియు చెడు నక్షత్రాలకు శాంతి చేసుకొను విధానములు రు. 1–25 లకే పంపెదము. పోస్టేజి అదనం. ఒకదఫా చూచినతృప్తి చెందగలరు.

PT. DEV DUTT SHASTRI
RAJ JYOTISHI (WAPM)
P.B. 86, JULLUNDUR CITY.


# సంఘర్షణ

(47వ పేజీ తరువాయి)

'సల్ఫాడైజిన్ ఇంజక్షన్లి'స్తే పాత కాలపు వైద్యం చేసినట్టుతెలిస్తే ఏ చిన్న డాక్టరయినా నవ్వుతాడు.

'సల్ఫాడైజిన్'మీదకి తన కలం ఎందుకు పోయిందో డా. రాజారావుకి తెలుసు. మవునంగా ఇంటికొచ్చి ముడుచుకుని పడుకున్నాడు. కుర్రవాడి పరిస్థితి ఏం బాగాలేదు. పరియైన డ్రగ్గు సకాలంలో పడలేదు.

* * *

మధ్యాహ్నం ఎండ మిటమిటలాడుతోంది.

అప్పుడే ఒక ఆపరేషన్ ముగించి 'వాష్‌బేసిన్లో'చేతులు కడుక్కుంటుండగా మేస్టారబ్బాయికి ప్రాణంమీద కొచ్చిందని కబురొస్తే పరిగెత్తాడు.

వెళ్ళేసరికే అంతా అయి పోయింది.

తిరిగొచ్చేసి కొంత విశ్రాంతి తీసుకుందామని మెట్లెక్కి పైకొచ్చాడు.

రామనాథం మేడమీద 'వోపెన్‌వరండాలో' కాచుకుని వున్నాడు.

గడిచిన క్వార్టర్లీ అంటే మూడునెలల జమాఖర్చులూ చూపిద్దామని వచ్చాడు.

'రిజస్టర్లూ' 'వోచర్లూ' అన్నీ టేబిలుమీద పరిచి వివరిస్తున్నాడు.

డాక్టరు మూతి బిడాయించుకుని కూచున్నాడు.

ఈ మెడికల్‌స్టోర్సు డాక్టరిదే అనీ... ఆయన పెట్టుబడిమీదనే అది నడుస్తున్నదనీ...తానేదో బేడ వాటా తీసుకొంటున్నా నెలజీతగాణ్ణి మాత్రమేననీ ...దానిమీద తన యాజమాన్యం నిమిత్త మాత్రమయిందనీ...అక్షరాలా కాదుగానీ...ఆ అర్థం వొచ్చేలా సంజాయిషీ ఇచ్చుకొంటూ పోయే ధోరణి రామనాథానిది.

'ముందూ వెనకా చూసుకోకుండా బావగారు 'ప్రిస్క్రిప్షన్లు' వ్రాశేస్తున్నారు. ఈ నెలాఖరికి 'టయిమెక్స్పైర'య్యే మందులు బోలెడున్నాయి. తరవాత మీ యిష్టం' అని 'రిజస్టర్లు' మూసి పెట్టాడు రామనాథం.

డాక్టరు తాచుపాములా బుస్సుమని లేచాడు కుర్చీలోనించి.

ఆమట్నే 'ఆ రిజస్టర్లూ' రశీదులూ, బిల్లులూ ... అన్నీ కలగలిపి రామనాథం మొహాన్ని కొట్టాడు.

'యు... యు...గెటవుట్ రాస్కెల్. నువ్వూ, 'నీ స్టోర్సూ', 'నీ స్టాక్సూ' గంగలో కలవండి. ఘడీఘడికీ లాభనష్టాలు బేరీజు వేసుకొంటో 'ట్రీట్‌మెంట్లు' సాగించమంటావా నన్ను? ఆ మందు 'ప్రిస్క్రయి'బ్ చెయ్యమనీ ఈ మందు 'ప్రిస్క్రయిబ్' చెయ్యమనీ నాకు సలహా ఇవ్వు ఈసారి — తంతాను. ఇకనించి ఆ 'స్టోర్సూ' 'ఆ క్లినిక్కూ'... వాటి లాభనష్టాలతో నాకు నిమిత్తం లేదు — ఆ వ్యవహారాలన్నీ నీ నెత్తినే వేసుకుని వూరేగు—నాకొద్దు.

నువ్వు నా జీవితంలో అడుగు పెట్టక ముందు నేనొక డాక్టర్ని ... రూపాయికి పదహారణాల డాక్టర్ని, అతిశయోక్తి కాదు...ఆత్మస్తుతికాదు, అక్షరాల దేముడి డాక్టర్ని, ఈ రొంపిలోకి దిగిన తరవాత ...నేనొక శిక్ష పడని దొంగని ... దగా కోరుని... ఆశ్చర్యం లేదు ... ఒక హంతకుణ్ణి! మళ్ళీ నీ మొహం నాకు చూపావా? ...ఆ...' అని వూగిపోయాడు.

రామనాథం బిత్తరపోయి ... కండువా చంకనాపెట్టుకుని... మాట పెగిలి రాక వొణికిపోతో ... ఆ పాటున నిల్చుండిపోయాడు.

రాజేశ్వరమ్మ ఆ గలభాకి లోపల్నించి వొచ్చేసి... పెనిమిటి నరసింహావతారమిమ్మీద వున్నది గమనించి అప్రతిభురాలైపోయింది.

'ఇదిగో నువ్విందులో తల దూర్చావా ...మాట దక్కదు' అని ఆమె వంక ఒక్క ఉరుమురుమి, లోపలికి దూరి, గడియవేసుకున్నాడు డాక్టరు.

* * *

మర్నాడు ఉదయం 'కన్‌సల్టింగ్ రూం'లో కూచున్నాడు డాక్టరు. ఆయన ముఖం ప్రసన్నంగా వుంది. కిటికీలో నించిరాత్రంతా మంచులో తడిసినమాలతి తెల్లగా పరిశుభ్రంగా మెరుస్తోంది.

కనపడని సంకెళ్ళేవో విదుల్చుకున్నట్టయి...ఒక్కసారి, వొళ్ళు విరుచుకున్నాడు, మిస్టర్ రాజారావు మళ్ళీ డాక్టర్ రాజారావయ్యాడు ఆ క్షణం. ●

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press: 6 & 7 Thambu